HERSHEY

# బాధ్యతాయుతమైన సోర్సింగ్ ప్రోగ్రామ్ గైడ్‌బుక్

బాధ్యతాయుతమైన సోర్సింగ్ బృందం
మార్చి 2020

## A. స్వాగతం & పరిచయం

మంచి చేయడం ద్వారా బాగా వృద్ధి చెందాలనే సిద్ధాంతంతో Hershey కంపెనీ స్థాపించబడింది. దాదాపు 125 సంవత్సరాలకు పైగా, మేము నివసించే మరియు పనిచేసే సంఘాలలో మేము ముఖ్యమైన సభ్యులు అని నిరూపించుకుంటూ మేము మా వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాము.

మా సప్లై చైన్‌లోని ప్రతి దశ యొక్క ప్రభావం ప్రజలు, సంఘాలు మరియు గ్రహంపై ఉంటుందని Hershey గుర్తించింది. ఫలితంగా, మా సప్లై చైన్ అంతటా శక్తివంతమైన సామాజిక, పర్యావరణ మరియు నైతిక వ్యాపార ప్రమాణాల అమలుకు మేము ప్రాధాన్యతనిస్తాము. అంతిమంగా, మా వాల్యూ చైన్‌ను ఏర్పాటు చేసేటువంటి మరియు మేము అందించే పదార్థాల స్థిరత్వం కోసం పనిచేసే వ్యక్తుల హక్కులను గౌరవించడంపై మా దీర్ఘకాలిక విజయం ఆధారపడి ఉంటుంది.

మా వినియోగదారులకు గొప్ప రుచి, అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందించడం కోసం నైతికంగా మరియు స్థిరంగా పని చేయడానికి Hershey ప్రపంచవ్యాప్తంగా ఉన్న సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాముల నెట్‌వర్క్‌పై ఆధారపడుతుంది. మీలో చాలా మందిలాగే, మేము నిరంతర అభివృద్ధి మనస్తత్వం, సహకార విధానం మరియు వ్యూహాత్మకంగా ఆలోచించి, త్వరగా చర్య తీసుకునే విధానాన్ని అనుసరిస్తాము. కలిసి పని చేయడం ద్వారా, మనం చాలా పెద్ద మరియు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపవచ్చు. కలిసి మరిన్ని ప్రయోజనాలను వృద్ధి చేసుకోవడానికి మరియు ఉజ్వలమైన భవిష్యత్తును పొందడానికి మేము మీ భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నాము.

భవదీయులు,

జాసస్ రైమస్

జాసన్ రైమన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సప్లై చైన్ ముఖ్య అధికారి

## B. మా నిబద్ధత & అంచనాలు



చిత్తశుద్ధి మరియు సమర్థతతో కార్యకలాపాలు నిర్వహించడం The Hershey Company యొక్క రెండు ముఖ్యమైన ప్రాథమిక విలువలు. మా సప్లయర్ ప్రవర్తన నియమావళి లో మానవ హక్కులు, కార్మిక ప్రమాణాలు, పర్యావరణం, ఆరోగ్యం మరియు భద్రత, వ్యాపార నైతిక విలువలు మరియు విభిన్నమైన మరియు స్థిరమైన సప్లై చైన్‌ను అభివృద్ధి పరచడానికి మా నిబద్ధతలతో సహా బాధ్యతాయుతమైన సోర్సింగ్‌కు సంబంధించి Hershey అంచనాలను మరియు మార్గదర్శకాలు వివరించబడ్డాయి.

మొత్తం సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు మా సప్లయర్ ప్రవర్తన నియమావళికి మరియు అన్ని ఇతర సంబంధిత విధానాలకు[1] అనుగుణంగా ఉంటారని మేము ఆశిస్తున్నాము . సప్లయర్‌లు కూడా తమ సప్లై చైన్ అంతటా సప్లయర్ ప్రవర్తన నియమావళి మరియు సంబంధిత విధానాలను కమ్యూనికేట్ చేసి, క్యాస్‌కేడ్ చేయాలి.

మా సప్లయర్‌లు కార్యకలాపాలు సాగిస్తున్న మార్కెట్‌లలో అన్ని వర్తించే జాతీయ, రాష్ట్ర మరియు స్థానిక చట్టాలు/నియంత్రణలకు లోబడి ఉండాలని మేము కోరుతున్నాము; అయితే సప్లయర్ నియమావళికి స్థానిక చట్టాలు లేదా ప్రమాణాలు భిన్నంగా ఉన్న సందర్భాలలో, మరింత కఠినమైన ప్రమాణాలు మరియు సూత్రాలకు మా సప్లయర్‌లు లోబడి ఉండాలని ఆశిస్తున్నాము.

[1] వ్యవసాయ జంతువుల సంక్షేమ స్థితి https://www.thehersheycompany.com/content/dam/corporate-us/documents/legal/farm-animal-welfare-position.pdf
పల్ప్ మరియు పేపర్ సేకరణ పాలసీ https://www.thehersheycompany.com/content/dam/corporate-us/documents/legal/pulp-and-paper-sourcing-policy.pdf
బాధ్యతాయుతమైన పామాయిల్ సోర్సింగ్ పాలసీ https://www.thehersheycompany.com/content/dam/corporate-us/documents/legal/palm-sourcing-policy.pdf
స్థిరమైన చక్కెర సోర్సింగ్ పాలసీ https://www.thehersheycompany.com/content/dam/corporate-us/documents/legal/sugar-sourcing-policy.pdf

## C. ధృవీకరణ & నిరంతర మెరుగుదల

మా సప్లై చైన్‌లో సామాజిక మరియు పర్యావరణ పరిస్థితులను మెరుగుపరచాలనుకునే మా స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి మా సప్లయర్‌ల సోర్సింగ్ ప్రయాణాన్ని అర్థం చేసుకోవడం చాలా క్లిష్టమైన అంశం. దీన్ని సాధించడం కోసం, The Hershey Company బాధ్యతాయుతమైన సోర్సింగ్ సప్లయర్ ప్రోగ్రామ్‌లో భాగంగా సప్లయర్ అభివృద్ధి మరియు నిరంతర మెరుగుదల కోసం సహాయం చేయడానికి Hershey అవుట్‌సోర్స్‌డ్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ సేవలు అందించడంలో ప్రముఖ అంతర్జాతీయ ప్రదాత అయిన ఇంటర్‌టెక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. బాధ్యతాయుతమైన సోర్సింగ్ సప్లయర్ ప్రోగ్రామ్‌లో సప్లయర్‌లు పాల్గొనడంలో మద్దతు అందిచడంతో పాటు వారికి సరైన స్థాయి భాగస్వామ్యాన్ని అందించడానికి మరియు దాని అవశ్యకాలు సరిగ్గా కమ్యూనికేట్ అయ్యేలా చూసేందుకు ఇంటర్‌టెక్ ప్రోగ్రామ్ మేనేజర్‌లు (IPMలు) ప్రోగ్రామ్‌లో చేర్చబడ్డారు.

సప్లయర్‌ల బాధ్యతాయుతమైన సోర్సింగ్ ప్రయాణంలో నిరంతర మెరుగుదలకు, అలాగే పురోగతిని కొనసాగించడంలో సహాయం అందించడానికి The Hershey Company వీలైనప్పుడల్లా మా సప్లయర్‌లతో చర్చలు జరిపి, సహకారం అందిస్తుంది. అనుకూలతను ధృవీకరించే సమయంలో, సప్లయర్ మరియు వ్యాపార భాగస్వామి నిర్వహణ వ్యవస్థలు మరియు ప్రక్రియలు, ప్రమాణాలు మరియు సెల్ఫ్-అసెస్మెంట్ ప్రశ్నావళులు, మూడవ పక్షం సోషల్ ఆడిట్‌లు మరియు/లేదా పరిశీలనకు సంబంధించి కార్మికుల-కేంద్రీకృత నమూనాల ద్వారా రికార్డ్‌లను యాక్సెస్ చేయడానికి మరియు సమీక్షించడానికి The Hershey Company హక్కును కలిగి ఉంది. నిరంతరం అభివృద్ధి చేయాలనే స్ఫూర్తితో, మా సప్లయర్ ప్రవర్తన నియమావళితో పూర్తి సమన్వయంలో ఉండేలా సప్లై చైన్‌ను పొందడానికి మరియు దానిని కొనసాగించడానికి అవసరమయ్యే ఏవైనా పనితీరు అంతరాలను పరిష్కరించడం కోసం మా సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములతో కలిసి పని చేయడం మా ఆశయం.

ఏ సప్లయర్ అయినా మా సప్లయర్ కోడ్‌తో అనుకూలతను ధృవీకరించాల్సి రావచ్చు, కనుక మా సప్లయర్ మరియు వ్యాపార భాగస్వామి నెట్‌వర్క్ విస్తృతమైనది మరియు భిన్నమైనది. ఫలితంగా, మాకు ముఖ్యమైన లేదా ప్రాధాన్యత కలిగిన మానవ హక్కుల సమస్యలు మరియు దీర్ఘకాలిక వ్యాపార వ్యూహానికి ఎక్కువ ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఎక్కువగా ఉన్న నిర్వహణలను మరియు కార్యకలాపాలను చేసే సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములతో మా నియమావళి పరిశీలన మరియు ధృవీకరణకు The Hershey Company ప్రాధాన్యతనిస్తుంది. మేము నైతిక మరియు బాధ్యతాయుతమైన సోర్సింగ్ సవాళ్లకు కారణమయ్యే కొన్ని అంతర్లీన సమస్యలను పరిష్కరించేటటువంటి కార్యక్రమాలను చేపట్టడం మరియు పద్ధతులను మెరుగుపరచడంలో మాకు సహాయం చేయగల ప్రత్యేకమైన స్థానంలో ఉన్న సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములతో భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని కూడా చూస్తాము.

నాలుగు కోణాలలో పరిగణనలోకి తీసుకునే స్కోరింగ్ పద్ధతి ద్వారా Hershey ప్రమాదాన్ని అంచనా వేస్తుంది: రెండు మానవ హక్కుల ప్రమాద వర్గాలు (భౌగోళిక మరియు వాల్యూ చైన్) మరియు రెండు వ్యాపార ప్రమాద వర్గాలు (ఖర్చు మరియు మా సంబంధం రకం). మా స్కోరింగ్ పద్ధతితో పాటుగా, Hershey యొక్క ప్రమాదపు విభాగం పర్యావరణం మరియు సప్లయర్ భిన్నత్వంతో సహా మా విస్తృతమైన స్థిరత్వ నిబద్ధతలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

Hershey బాధ్యతాయుతమైన సోర్సింగ్ సప్లయర్ ప్రోగ్రామ్‌లో భాగంగా, మా సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు Hershey అంచనాలకు అనుగుణంగా ఉండేలా కొన్ని కార్యకలాపాలలో పాల్గొంటారు. ఇందులో Hershey నిర్వహించే మా రిస్క్ అసెస్మెంట్ మరియు అవసరమైతే సప్లయర్ ప్రవర్తన నియమావళి అంగీకారం, సెల్ఫ్-అసెస్మెంట్ క్వశ్చనైర్ (SAQ) మరియు ఆన్-సైట్ సోషల్ కాంప్లియన్స్ ఆడిట్‌లు కలిపి ఉంటాయి.

**ప్రవర్తన నియమావళి అంగీకారం**

సప్లయర్ కొత్త సప్లయర్ ప్రవర్తన నియమావళిని అర్థం చేసుకుని, అంగీకరిస్తున్నారు
*(వార్షిక ఆవశ్యకం)*

→

**సెల్ఫ్-అసెస్మెంట్ క్వశ్చనైర్ (SAQ)**

సెడెక్స్‌లో చేరి, సెల్ఫ్-అసెస్మెంట్ క్వశ్చనైర్‌ను పూర్తి చేస్తారు
*(వార్షిక ఆవశ్యకం)*

→

**సప్లయర్ ఆన్-సైట్ ఆడిట్**

SMETA 4-పిల్లర్ ఆడిట్ చేస్తారు లేదా మ్యూచువల్లీ రికగ్నైజ్డ్ ఆడిట్ (MRA) సమర్పిస్తారు
*(Hershey టైమ్‌లైన్)*

→

**కరెక్టివ్ యాక్షన్ ప్లాన్ (CAP)**

అనుకూలంగా లేని అంశాలను సరిచేయడానికి CAPను పూర్తి చేయండి మరియు ఫాలో-అఫ్ ఆడిట్ ద్వారా రుజువు సమర్పించండి
*(వర్తించే పక్షంలో)*

## దశ 1: మా నిబద్ధతను అర్థం చేసుకోవడం, సమన్వయపరుచుకోవడం మరియు పంచుకోవడం

- **అర్థం చేసుకోవడం:** The Hershey Company సప్లయర్ ప్రవర్తన నియమావళి, మా బాధ్యతాయుతమైన సోర్సింగ్ నిబద్ధతలు, మా మానవ హక్కులు మరియు పర్యావరణ విధానాలు మరియు ఈ బాధ్యతాయుతమైన సోర్సింగ్ గైడ్‌బుక్‌లో పేర్కొన్న ఆవశ్యకాల గురించి మీరు బాగా తెలుసుకోవాల్సి ఉంటుంది.

- **సమన్వయపరుచుకోవడం:** ఈ గైడ్‌బుక్‌లో వివరించిన దశలను అనుసరించడం ద్వారా మీ కార్యాలయాన్ని మా సప్లయర్ ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఉండేలా పని చేయండి.

- **పంచుకోవడం:** మీ స్వంత సప్లై చైన్ అంతటా Hershey సప్లయర్ ప్రవర్తనా నియమావళితో కమ్యూనికేట్ చేయాల్సి ఉంటుంది మరియు అనుగుణంగా ఉండటం అవసరం, అంతేకాకుండా మా ప్రమాణాలకు అనుగుణంగా మీ సప్లయర్ అనుకూలతను చూపడానికి మరియు ధృవీకరించడానికి తగిన నిర్వహణ వ్యవస్థలను కలిగి ఉండాలి.

## దశ 2: సెడెక్స్‌లో చేరండి మరియు మీ సెల్ఫ్-అసెస్సుమెంట్ క్వశ్చనైర్‌ను (SAQ) HERSHEYతో పంచుకోండి



- సెడెక్స్‌లో చేరండి & The Hershey Companyతో సంబంధాన్ని ప్రారంభించండి: Hershey తన సప్లయర్‌లను, అలాగే వ్యాపార భాగస్వాములను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నైతికపరమైన వాణిజ్య సేవా ప్రదాలలో ఒకటైనసెడెక్స్‌లో చేరమని గట్టిగా ప్రోత్సహిస్తుంది. సెడెక్స్‌లో చేరడం వల్ల సోషల్ కాంప్లియన్స్ ఆడిటింగ్ ప్రయత్నాలు మరియు అనుబంధ వనరుల నకిలీ తగ్గుతుంది, అలాగే పరిశ్రమలో ప్రామాణికమైన ఆకృతిలో అనేకమంది కొనుగోలుదారులకు ఆడిట్ నివేదికలు మరియు సమాచారాన్ని పంచుకోవడం సప్లయర్‌లకు సులభతరమవుతుంది. సెడెక్స్‌లో చేరడం ద్వారా, బాధ్యతాయుతమైన మరియు స్థిరమైన వ్యాపార పద్ధతులను మెరుగుపరచడంలో సహాయపడటానికి కమ్యూనిటీ నెట్‌వర్క్‌తో సహా సామర్థ్యాన్ని వృద్ధి చేసే విస్తృత శ్రేణి సాధనాలు మరియు వనరుల నుండి సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు ప్రయోజనం పొందుతారు. చేరిన తర్వాత, దయచేసి The Hershey Companyతో సంబంధాన్ని ప్రారంభించండి, (సెడెక్స్ రిఫరెన్స్ నంబర్: ZC1090865) అప్పుడు వల్ల మేము సమాచారాన్ని షేర్ చేయవచ్చు.

సెడెక్స్‌లో చేరడానికి, దయచేసి సందర్శించండి: https://www.sedexglobal.com/join-sedex/supplier/



- సెల్ఫ్-అసెస్సుమెంట్ క్వశ్చనైర్ (SAQ) పూర్తి చేయండి: Hershey బాధ్యతాయుతమైన సోర్సింగ్ సప్లయర్ ప్రోగ్రామ్‌కి అనుగుణంగా ఉండేందుకు, మీరు మీ కార్యాలయం యొక్క సెడెక్స్ SAQ(ల)ను వార్షిక పద్ధతిలో పూర్తి చేయాల్సి ఉంటుంది లేదా అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇంటర్‌టెక్ మేనేజర్‌లు ఇమెయిల్ ద్వారా సప్లయర్‌లకు తెలియజేస్తారు మరియు పేర్కొన్న సమయవ్యవధిలోపు ప్రతిస్పందించవలసి ఉంటుంది. సెడెక్స్ SAQ అనేది మీ వ్యాపార విధానంలో బలాలు, అలాగే మెరుగుపరుచుకోవాల్సిన అంశాల గురించి తెలియజేసే కీలక సాధనం. Hershey ఆడిట్‌లు మరియు ఇతర అసెస్సుమెంట్‌లలో ఫాలో అప్ అవసరమయ్యే సమస్యలను గుర్తించడానికి మా పూర్తి సప్లై చైన్ నిర్వహణ ప్రయత్నాల కోసం SAQను ఉపయోగిస్తుంది. సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములకు సెడెక్స్ కాకుండా ప్రత్యామ్నాయ SAQ ఉన్నట్లయితే, Hershey వాటిని కేసులవారీగా సమీక్షించి, SAQను ఆమోదించవచ్చు.

## దశ 3: ధృవీకరణ

- సప్లైయర్ ఆన్-సైట్ ఆడిట్: Hershey బాధ్యతాయుతమైన సోర్సింగ్ సప్లయర్ ప్రోగ్రామ్ మార్గదర్శకాల ప్రకారం సప్లయర్‌లు Hershey ఆమోదించబడిన పర్యవేక్షణ సంస్థ నిర్వహించే SMETA 4 -పిల్లర్ సోషల్ కాంప్లియన్స్ ఆడిట్ లేదా తత్సమానమైన దానిలో పాల్గొనాల్సి ఉంటుందని Hershey పేర్కొంటుంది. Hersheyకి అందుబాటులో ఉన్న వేరే ఏవైనా పరిష్కార మార్గాలతో పాటు దిద్దుబాటు కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి స్థిరమైన పరిష్కారాన్ని నిర్ధారించడం కోసం గుర్తించబడిన నిబద్ధత లేని అంశాల ఆధారంగా ఫాలో అప్ ఆడిట్‌లను (డెస్క్‌టాప్ సమీక్ష లేదా ఆన్‌సైట్) అభ్యర్థించే హక్కు Hersheyకి ఉంటుంది.


మీ సైట్ ఇటీవలే సోషల్ కాంప్లియన్స్ ఆన్-సైట్ ఆడిట్‌ను పూర్తి చేసుకున్నట్లయితే, ఆ నివేదిక మ్యూచువల్ రికగ్నిషన్ ఆడిట్ (MRA) సర్వీస్‌కు అర్హత సాధించవచ్చు. MRA ప్రక్రియ లేదా Hersheyకి ఆమోదయోగ్యమైన ప్రమాణాలకు సంబంధించి ఏవైనా అదనపు సందేహాల కోసం, దయచేసి మీ IPMను సంప్రదించండి.

### మ్యూచువల్ రికగ్నిషన్

AIM-ప్రోగ్రెస్ సభ్యులుగా, ఆడిట్ నకిలీ, అలసట మరియు ఖర్చును తగ్గించే ప్రయత్నంలో భాగంగా Hershey మ్యూచువల్ రికగ్నిషన్ ప్రక్రియకు మద్దతునిస్తుంది. మ్యూచువల్ రికగ్నిషన్ ప్రక్రియ ద్వారా ఆడిట్‌లను సమీక్షిస్తున్నప్పుడు, మా సప్లయర్ ప్రవర్తనా నియమావళికి కార్యాలయం అనుకూలతను అంచనా వేయడం మరియు సరి చూడటం కోసం ఏదైనా కరెక్టివ్ యాక్షన్ ప్లాన్‌లు (CAPRలు) మరియు క్లోజర్ ఆడిట్ నివేదికలతో పాటు ఈ ఆడిట్ నివేదికలను Hershey సమీక్షిస్తుంది. నివేదికను గుర్తించడానికి Hershey బాధ్యత వహించదు, అలాగే ఆడిట్ ఫలితాలు మరియు నివేదిక నాణ్యత ఆధారంగా, అదనపు ఫాలో అప్ లేదా అసెస్మెంట్ ప్రమాణాలు అవసరం కావచ్చు.

## ఆన్-సైట్ ఆడిట్ ప్రాసెస్

Hershey ఆమోదించబడిన పర్యవేక్షణ సంస్థతో ఆన్-సైట్ ఆడిట్‌ను షెడ్యూల్ చేయడం, ఆన్-సైట్ ఆడిట్‌కి సంబంధించిన ప్రాసెస్ మరియు ఫాలో-అప్ వంటివి క్రింద పేర్కొన్న దశలలో ఉంటాయి.




**1) ఆడిట్ అభ్యర్థన:** ఇంటర్‌టెక్ ప్రోగ్రామ్ మేనేజర్ (IPM) SMETA 4-పిల్లర్ ఆడిట్ చేయించుకోవాల్సిందిగా సప్లయర్‌ను ఇమెయిల్ ద్వారా అభ్యర్థిస్తారు.

**2) ఆడిట్ షెడ్యూలింగ్:** ఆమోదించబడిన పర్యవేక్షణ సంస్థతో ఆన్-సైట్ ఆడిట్‌లు షెడ్యూల్ చేయబడతాయి. మీరు ఎంపిక చేసుకోవడం కోసం కొటేషన్ మరియు ఆడిటర్ లభ్యతను అభ్యర్థించడానికి Hershey ఆమోదించిన పర్యవేక్షణ సంస్థలలో దేనినైనా సంప్రదించవచ్చు. మీరు పర్యవేక్షణ సంస్థను ఎంపిక చేసుకున్న తర్వాత దయచేసి మీ IPMకి తెలియజేయండి. Hershey ఆమోదించిన పర్యవేక్షణ సంస్థల జాబితా కోసం దయచేసి మీ IPMను సంప్రదించండి.

**3) సప్లైయర్ ఆన్-సైట్ ఆడిట్:** ప్రారంభ సమావేశంలో, కార్యాలయ యాజమాన్య బృందానికి ఆడిట్ ప్రయోజనం, స్కోప్, ప్రక్రియ మరియు పాత్రల గురించి సలహాలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఆడిట్ ప్రక్రియలో మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ రివ్యూ, కార్యాలయ పర్యటన, ప్రైవేట్ కార్మికుల ఇంటర్వ్యూ మరియు ముగింపు సమావేశం ఉంటాయి.

### కార్మికులతో చర్చలు

మా సప్లై చైన్‌లో కార్మికుల శ్రేయస్సు గురించి మరింత సమగ్ర అవగాహనను పొందడానికి కార్మికుల నుండి ప్రత్యక్షంగా అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడానికి Hershey ప్రాధాన్యతనిస్తుంది. సామాజిక అనుకూలత ఆడిట్‌లు జరుగుతున్న సమయంలో, సైట్‌లో పని చేసే కార్మిక వర్గాలలో కనీసం ఒక ప్రతినిధిని ఇంటర్వ్యూ చేసి, వారి దృక్కోణాలను చేర్చడం ప్రామాణిక పద్ధతి.

ఆడిట్ అవతల వైపు, ప్రమాణాలకు అనుగుణంగా ఉండటాన్ని మించి పరిశీలనకు సంబంధించి మరింత కార్మిక-కేంద్రీకృత పద్ధతులను అమలు చేసే ప్రయత్నాలలో భాగం పంచుకోవడాన్ని ప్రోత్సహిస్తాము మరియు అధునాతన కార్మికుల చర్చల కోసం ప్రదేశాలను తెలియజేస్తాము.

**4) దిద్దుబాటు కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ:** ముగింపు సమావేశంలో, ఆడిట్‌కు అనుగుణంగా లేని అంశాలు, పరిశీలన మరియు మంచి పద్ధతులు (ఏవైనా ఉంటే) గురించి సంక్షిప్తంగా పొందుపరిచిన కరెక్టివ్ యాక్షన్ ప్లాన్ రిపోర్ట్‌ను (CAPR) అందిస్తారు. తక్షణ మరియు నివారణ దిద్దుబాటు చర్య, మూల కారణ విశ్లేషణ మరియు సమయవ్యవధులు, అలాగే పరిష్కారం చూపే బాధ్యత ఉన్న వ్యక్తి(లు) గురించి వివరించే CAPను పూర్తి చేయడం ద్వారా సైట్ మేనేజ్‌మెంట్ IPMకి తెలియజేయాలి. దయచేసి కీలకమైనటువంటి అనుకూలంగా లేని అంశాల గురించి మరింత సమాచారం కోసం అనుబంధాంశం A చూడండి.

CAPలో భాగంగా, అనుకూలంగా లేకపోవడానికి దారితీసే మూలం(లు) లేదా కారణం(ల)ను విశ్లేషించడానికి మరియు గుర్తించడానికి తప్పనిసరిగా మూలకారణం విశ్లేషణను (RCA) కూడా నిర్వహించవలసి ఉంటుంది.

### మూల కారణ విశ్లేషణను (RCA) అర్థం చేసుకోవడం

ఆడిట్ సమయంలో, ఒక కార్యాలయం సమస్యను వెల్లడిస్తుంది – అనేక మంటలను ఆర్పే సాధనాలు గడువు ముగిసినట్లు ట్యాగ్‌లను కలిగి ఉన్నాయి. సైట్‌లో ఉన్న మంటలను ఆర్పే సాధనాలు అవసరమైనప్పుడు సరిగ్గా పని చేసేలా చూడటం కోసం ఈ అననుకూలతను వెంటనే సరిచేయాలని కార్యాలయం కోరుకుంటుండగా, ఇది ఎందుకు మరియు ఎలా జరిగిందో తెలుసుకోవడం కూడా ముఖ్యం, తద్వారా కార్యాలయానికి ఉన్న భద్రతా ప్రమాదం పునరావృతం కాదు.

**క్రింద పేర్కొన్న పరిస్థితులలో కనుగొనడానికి మూలకారణ విశ్లేషణ (RCA) సహాయపడగలదు:**

1) మంటలను ఆర్పే సాధనం పరిశీలన మరియు నిర్వహణ బాధ్యత ఎవరో ఒకరికి అప్పగించి ఉండటం;
2) ఆ బాధ్యత కలిగిన వ్యక్తికి తమ బాధ్యతలను నిర్వహించడంపై అవగాహన మరియు నైపుణ్యం ఉండటం;
3) మంటలను ఆర్పే సాధనాలను తనిఖీ చేయడానికి అవసరమైన పద్ధతి అమలులో ఉండటం;
4) ఈ పద్ధతి ప్రభావవంతంగా అమలు చేయబడటం మరియు
5) మంటలను ఆర్పే సాధనాల తనిఖీ మరియు నిర్వహణకు సంబంధించిన రికార్డ్‌లను అందుబాటులో ఉంచడం.

మూల కారణ విశ్లేషణను నిర్వహించడానికి అనేక పరిశ్రమ సాంకేతికతలు మరియు పద్ధతులు ఉన్నాయి, ఇవి వాటి నిర్వహణ వ్యవస్థ ప్రక్రియల్లో అంతరాలను అర్థం చేసుకోవడం, స్థిరమైన పరిష్కారాన్ని గుర్తించడం మరియు మునుపు గుర్తించిన సమస్యలు పునరావృతం కాకుండా నివారించడానికి పర్యవేక్షించడం వంటి అంశాలలో కార్యాలయానికి సహాయపడతాయి.

## D. నిర్వహణ వ్యవస్థలు & సప్లై చైన్ పరిశీలనను అర్థం చేసుకోవడం – బాధ్యతాయుతమైన వ్యాపార కార్యకలాపాలకు మరియు నిరంతర మెరుగుదలకు కీలకమైన అంశం

The Hershey Company సప్లయర్ కోడ్‌కి మా సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు తమ సప్లై చైన్ అంతటా మా అంచనాలకు తగ్గట్లు ఒక క్రమపద్ధతిలో ఉండటం అవసరం. మా టైర్ 1 ప్రత్యక్ష సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములకు మించి మా సప్లయర్ కోడ్ అంచనాలు ఉండేలా చూసుకోవడంలో సప్లై చైన్ పరిశీలన[2] తో పాటు ప్రభావవంతమైన నిర్వహణ వ్యవస్థలు అనేవి కీలకమైన అంశాలు.

### సప్లై చైన్ పరిశీలన యొక్క ప్రాముఖ్యత

సప్లై చైన్ పరిశీలన అనేది వ్యాపార నిర్వహణలు మరియు కార్యకలాపాల నుండి సంభవించే అవకాశమున్న సామాజిక, పర్యావరణ మరియు నైతిక ప్రమాదాలను నిర్వహించే ప్రక్రియ. సరైన రీతిలో నిర్వహించిన పరిశీలనలో సప్లై చైన్‌లోని అన్ని టైర్‌లలో ప్రతికూల మానవ హక్కుల ప్రభావాలను మరియు ఇతర ప్రమాదాలు గుర్తించబడాలి, నివారించబడాలి మరియు తగ్గాలి. ప్రక్రియలో కీలక దశలు ఇక్కడ అందించబడ్డాయి:

- మానవ హక్కులను గౌరవించడం, పర్యావరణాన్ని రక్షించడం మరియు విధానం లేదా స్థితి స్టేట్‌మెంట్‌ల ద్వారా నైతికంగా పని చేయడానికి స్పష్టమైన నిబద్ధతను కలిగి ఉండటం
- వాస్తవ మరియు సంభావ్య ప్రభావాలను గుర్తించడం మరియు అంచనా వేయడం
- గుర్తించబడిన ఫలితాలను సమీక్షించడం మరియు చర్య తీసుకోవడం
- ప్రతిస్పందనలను మరియు ఫాలో అప్ కార్యకలాపాలను ట్రాక్ చేయడం
- ప్రభావాలను ఎలా పరిష్కరించాలో తెలియజేయడం

ఒక సంస్థ తన లక్ష్యాలను సాధించడానికి వ్యాపారంలోని అంతరంగిక సంబంధిత భాగాలను[3] నిర్వహించే మార్గాన్ని నిర్వహణ వ్యవస్థ అంటారు. సామాజిక, పర్యావరణ మరియు నైతిక ప్రమాణాలను అందించడం అనేది అనేక ఇతర వ్యాపార ఆవశ్యకాల కంటే భిన్నంగా లేదు. Hershey సెట్ చేసినటువంటి పనితీరు మరియు పరిశీలన అంచనాలను చేరుకోవడానికి అవసరమైన నిర్వహణ వ్యవస్థలను అమలు చేసే బాధ్యత సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములపై ఉంటుంది.


సంస్థ పరిమాణం మరియు పరిస్థితి ఆధారంగా సంప్రదాయత మరియు సంక్లిష్టత స్థాయిలలో నిర్వహణ వ్యవస్థలు వేరుగా ఉండవచ్చు. చిన్న సంస్థలు అంచనాలను స్పష్టంగా వివరించడానికి బలమైన నాయకుడిపై ఆధారపడవచ్చు. అతిపెద్ద లేదా మరింత క్లిష్టమైన వ్యాపార సంస్థలు తమ సంస్థాగత లక్ష్యాలను చేరుకోవడానికి విస్తృతమైన డాక్యుమెంటేషన్ మరియు నియంత్రణలను కలిగి ఉండవచ్చు. మొత్తమ్మీద, బాగా నిర్వచించబడిన నిర్వహణ సంస్థ రిస్క్ మేనేజ్‌మెంట్‌ను, అలాగే మానవ హక్కులు, పర్యాపరణం లేదా వ్యాపార నైతిక విలువలకు సంబంధించిన ప్రమాదాలను గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తూనే, సంస్థ అభివృద్ధి మరియు ఉత్పాదకతకు సహాయం అందించాలి.

బాగా తెలిసిన నిర్వహణ వ్యవస్థ మోడల్‌లలో “ప్లాన్-డు-చెక్-యాక్ట్” లేదా PDCA మోడల్ ఒకటి. ఈ మోడల్ సరళంగా ఉన్నప్పటికీ, లక్ష్యాలను అంచనా వేయడం, కార్యకలాపాన్ని అమలుపరచడం, ఫలితాన్ని పర్యవేక్షించడం మరియు మెరుగుపరుచుకోవాల్సిన అంశాలను గుర్తించడం కోసం గొప్ప ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది.

[2] ISO https://www.iso.org/management-system-standards.html

[3] https://www.iso.org/management-system-standards.html

## PDCA మోడల్




**ప్లాన్:** లక్ష్యాలను, విధానాలు మరియు ప్రాసెస్‌లను వ్యవస్థాపించడం, ప్రమాదాలను అంచనా వేయడం

**డు:** బాధ్యతలను వివరించడం, అవసరమైన శిక్షణను అందించడం, కార్యక్రమాలు & కార్యకలాపాలను అమలుపరచడం

**చెక్:** డేటాను సేకరించడం, ఫలితాలను పర్యవేక్షించడం మరియు మీరు ట్రాక్‌లో ఉన్నారో లేదో గుర్తించడం

**యాక్ట్:** పర్యవేక్షణ ద్వారా గుర్తించిన సమస్యలను పరిష్కరించడం మరియు నాయకత్వంతో ఫలితాలను సమీక్షించడం మరియు ఏయే చర్యలు లేదా మార్పులు చేయాలో నిర్ధారించడం.

4తర్వాత వచ్చిన PDCA మోడల్ మరియు ఇతర నిర్వహణ వ్యవస్థ సాధనాలు నిరంతర మెరుగుదల కోసం మూల కారణ విశ్లేషణను అమలు చేయడంలో సంస్థలకు సహాయపడవచ్చు.

---

[4] PDCA గ్రాఫిక్

## E. మహిళా హక్కులు & సాధికారతను పెంపొందించడం

మహిళల హక్కులు & సాధికారతను ప్రోత్సహించడానికి The Hershey Company ప్రాధాన్యతనిస్తుంది. సాంస్కృతిక నిబంధనలు మరియు విభిన్న చట్టపరమైన సందర్భాల కారణంగా తరచూ కార్యాలయంలోని పురుషులు మరియు మహిళలు ప్రత్యేకమైన మరియు విభిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటారని మా వ్యాపార భాగస్వాములందరూ అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అంతేకాకుండా, నిర్దిష్ట లింగ ఆధారిత హోదాలు (సంరక్షకుల అంచనాలు లేదా గర్భం) లేదా వారి పని రకం కారణంగా మహిళలు మరింత ఎక్కువగా ఎదుర్కొనే అవకాశం ఉంది. ఫలితంగా, క్రింద పేర్కొన్నటువంటి ఈ కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వారి అనుకూలత విధానంలో లింగ సంబంధ సమస్యలను పరిగణించాల్సిందిగా మేము మా వ్యాపార భాగస్వాములను ప్రోత్సహిస్తున్నాము:

- ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలు తమ లింగం ఆధారంగా వివక్షకు గురికాకుండా చూసుకోవాలి - గర్భనిరోధం పాటించవలసిందిగా ఉద్యోగులను బలవంతపెట్టడం లేదా నిర్బంధం చేయకుండా చూసుకోవాలి మరియు ఉద్యోగం కోసం గర్భధారణ పరీక్షలు నిర్వహించడం వంటివి చేయకుండా చూసుకోవడం
- పురుషులు మరియు మహిళా కార్మికులపై విభిన్న ప్రభావాలను గుర్తించడానికి కార్యాలయం మరియు నిర్వహణ డేటా లింగం ఆధారంగా విభజించబడేలా చూసుకోవడం
- ఫిర్యాదు విధానాలను రూపొందించేటప్పుడు లింగం సున్నితత్వాలను లేదా పురుషులు మరియు మహిళల ప్రత్యేక అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం
- గర్భధారణ మరియు నర్సింగ్‌కు సంబంధించి మహిళా ఉద్యోగుల కోసం తగినటువంటి మరియు సహేతుకమైన వసతి సౌకర్యాలను కల్పించడం.

మహిళా సాధికారతపై అదనపు వనరుల కోసం, దయచేసి అనుబంధాంశం B చూడండి.

## F. పుస్తకాలు & రికార్డ్‌లు

సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు Hersheyతో సప్లయర్‌లు జరిపే లావాదేవీలు మరియు వినియోగాధికారాలను ఖచ్చితంగా మరియు న్యాయంగా ప్రతిబింబించే విధంగా రికార్డ్‌లను నిర్వహించాలని, అలాగే అంతర్గత అకౌంటింగ్ నియంత్రణలకు సంబంధించి తగిన వ్యవస్థను రూపొందించి, వాటిని నిర్వహించాలని Hershey ఆశిస్తుంది. సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు విదేశీ అవినీతి పద్ధతుల చట్టంతో సహా రికార్డ్‌లను భద్రపరచడం మరియు నిల్వ చేయడానికి సంబంధించిన అన్ని ఉత్తమ పద్ధతులు మరియు చట్టాలను అనుసరించాలి. ప్రతి సప్లయర్ వాస్తవాలను ఖచ్చితంగా; నిజాయితీగా మరియు నిష్పాక్షికంగా రికార్డ్ చేయాలి మరియు నివేదించాలి. సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు దాచకూడదు, రికార్డ్ చేయడంలో విఫలం కాకూడదు లేదా తప్పుడు ఎంట్రీలను చేయకూడదు. అన్ని ఆర్థికపరమైన పుస్తకాలు మరియు రికార్డ్‌లు సాధారణంగా ఆమోదించబడిన అకౌంటింగ్ సూత్రాలకు అనుగుణంగా ఉండాలి.

## G. సమస్యలను తెలియజేయడం & నివేదించడం

నైతిక ప్రవర్తన, విధానం లేదా చట్టం, మా సప్లయర్ ప్రవర్తనా నియమావళి లేదా ఈ మార్గదర్శక డాక్యుమెంట్‌కి సంబంధించి అసలైన లేదా అనుమానాస్పద ఉల్లంఘనలను సత్వరం నివేదించడానికి మా సప్లయర్‌లు మరియు వ్యాపార భాగస్వాములు బాధ్యత వహిస్తారు. ప్రతీకారం తీర్చుకుంటారనే భయం లేకుండా ఏవైనా ఇబ్బందుల గురించి తెలియజేయడం లేదా ఉల్లంఘనలను నివేదించడంలో సహాయం అందించడానికి సప్లయర్‌లు తమ సిబ్బందికి తెలియజేసే ప్రక్రియను కలిగి ఉండాలి. సప్లయర్ ప్రవర్తన నియమావళి, నైతిక ప్రవర్తన, విధానం లేదా చట్టానికి సంబంధించి ఏవైనా ఉల్లంఘనలు చోటుచేసుకున్నట్లయితే సప్లయర్‌లు మరియు వారి ఉద్యోగులు వెంటనే Hersheyకి నివేదించాలి. క్రింద పేర్కొన్న సంప్రదింపు సమాచారంతో Hershey నైతిక ప్రవర్తన మరియు అనుకూలత ప్రోగ్రామ్, Hershey చట్టపరమైన విభాగం లేదా Hershey గోప్యమైన సమస్యల లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు. మేము ప్రతి నివేదికను తీవ్రంగా పరిగణిస్తాము మరియు ప్రగాఢ విశ్వాసంతో సమస్యను నివేదించిన లేదా దర్యాప్తులో మాకు సహకరించిన సప్లయర్‌పై Hershey ఉద్యోగి ప్రతీకారానికి పాల్పడటాన్ని మేము ఏ మాత్రం సహించము.



www.HersheysConcern.com; ethics@hersheys.com

న్యాయ విభాగం, Hershey కంపెనీ

19 ఈస్ట్ చాకొలేట్ అవెన్యూ, Hershey, PA 17033 USA

## H. మమ్మల్ని సంప్రదించండి

మా ప్రోగ్రామ్ ఆవశ్యకాలు మరియు సమగ్ర బాధ్యతాయుతమైన సోర్సింగ్ ప్రయత్నాల గురించి సాధారణ సందేహాలు ఉంటే, దయచేసి responsiblesourcing@hersheys.com సంప్రదించండి

## అనుబంధాంశం A : Hershey కంపెనీకి సంబంధించి ఏ మాత్రం ఉపేక్షించని & తీవ్రమైన ఉల్లంఘనలు

### ఏ మాత్రం ఉపేక్షించని ఉల్లంఘనలు

ఏ మాత్రం ఉపేక్షించని ఉల్లంఘనలు అనగా వ్యక్తిగత హక్కులు, జీవిత భద్రత మరియు/లేదా Hershey బ్రాండ్ పేరు ప్రఖ్యాతులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపేవి.

ప్రస్తుత సప్లయర్‌లు తమ కార్యాలయంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఏ మాత్రం ఉపేక్షించని ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తించబడితే, వారి Hershey రిలేషన్‌షిప్ మేనేజర్ మరియు IPMకి తెలియజేయబడుతుంది. సప్లయర్ CAPRను వారు నివేదికను స్వీకరించిన 15 రోజులకు మించకుండా Hershey మరియు ఆ సంస్థ IPMకు సమర్పించాలి. CAPRలో చేపట్టే తక్షణ చర్యలు, మూల కారణ విశ్లేషణ మరియు అమలు చేయాల్సిన నివారణ చర్యలు ఉంటాయి.

సరైన కాలపరిమితిలో ఏ మాత్రం ఉపేక్షించని ఉల్లంఘనను సప్లయర్ పరిష్కరించాలనుకోకపోతే లేదా పరిష్కరించకపోతే, ఆ సందర్భాలలో Hersheyకి సప్లయర్‌ను తాత్కాలికంగా నిలిపివేసే లేదా తొలగించే హక్కు ఉంటుంది.

అనుకూలంగా లేని క్రింది అంశాలు Hershey ప్రోగ్రామ్ ప్రకారం ఏ మాత్రం ఉపేక్షించని ఉల్లంఘనలుగా పరిగణించబడతాయి:

#### బాల కార్మికులు:

- ILO నిబంధనల్లో నిర్వచించిన విధంగా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లు నిరూపణ 138 మరియు 182
- పాఠశాల విద్య లేదా వృత్తి విద్యకు అంతరాయం కలిగేలా లేదంటే భౌతిక, మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు హాని కలిగించే అవకాశం ఉన్న అనుచితమైన ప్రమాదాలకు పిల్లలు గురయ్యేలా 18 ఏళ్లలోపు వయస్సు గల కార్మికులను నియమించుకోవడం
- ఉద్యోగంలో చేరిన యువత అపాయకరమైన పనులు చేయడం, తమ విద్యకు ఆటంకం కలిగే లేదా నిరోధించే విధంగా రాత్రుల్లో పని చేయడం లేదా ఓవర్‌టైమ్ పని చేయడం

#### వెట్టి చాకిరి:

- ఖైదు చేయబడిన కార్మికులు, బానిస కార్మికులు, ఒప్పందం కుదుర్చుకున్న కార్మికులు, బానిసత్వంలో ఉన్న కార్మికులు లేదా ఏదైనా మార్గంలో ఉద్యోగిని బలవంతం చేయడం వంటి ఆనవాళ్లు
- వ్యక్తిగత డాక్యుమెంట్‌లను తెలియకుండా దాచడం లేదా అభ్యర్థించినప్పుడు యాక్సెస్‌ను నిరాకరించడం
- కార్మికులు స్వేచ్ఛగా తిరగకుండా పరిమితం చేయడం మరియు జరిమానాల బారినపడకుండా ఉద్యోగం నుండి తప్పుకోలేకపోవడం

#### నైతిక వ్యాపార ప్రమాణాల ఉల్లంఘనలు

- ప్రభుత్వ ఏజెంట్‌లు లేదా ప్రభావితం చేయగల హోదాలో ఉన్న ఎవరైనా తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేసేలా లేదా ప్రభావితం చేసినట్లు కనిపించేలా బహుమతులు, వినోదం లేదా ఇతర ఆతిథ్యం వంటివి అందించిన దాఖలాలు
- వ్యాపార అవకాశాలు, కమీషన్‌లు లేదా వ్యక్తిగతంగా ప్రయోజనం కలిగించే లేదా అక్రమంగా డబ్బు ఆర్జించడం వంటి ప్రయోజనకరమైన ఆర్థిక ఏర్పాట్లు చేయడం
- విదేశీ అవినీతి పద్ధతుల చట్టం (FCPA) లేదా ఇతర లంచం నిరోధక చట్టాలకు సంబంధించిన పుస్తకాలు మరియు రికార్డ్‌ల ఉల్లంఘన

#### తక్షణ ప్రాణహాని కలిగించే ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత మరియు/లేదా పర్యావరణ సమస్యలు

#### అంగీకరించిన కాలపరిమితిలోపు ఏ మాత్రం ఉపేక్షించని లేదా క్లిష్టమైన (క్రింద నిర్వచించబడింది) దిద్దుబాటు చర్యలను పూర్తి చేయడంలో విఫలం కావడం

### తీవ్రమైన ఉల్లంఘనలు

తీవ్రమైన ఉల్లంఘనలు అనగా వ్యక్తిగత హక్కులు, జీవిత భద్రత మరియు/లేదా Hershey కార్పొరేట్ పేరుప్రతిష్టలపై ప్రతికూల ప్రభావాన్ని చూపేవి.

ప్రస్తుత సప్లయర్‌లు తమ కార్యాలయంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తించబడితే, వారి Hershey రిలేషన్‌షిప్ మేనేజర్ మరియు IPMకి తెలియజేయబడుతుంది. సప్లయర్ CAPRను వారు నివేదికను స్వీకరించిన 15 రోజులకు మించకుండా Hershey మరియు ఆ సంస్థ IPMకు సమర్పించాలి. CAPRలో చేపట్టే తక్షణ చర్యలు, మూల కారణ విశ్లేషణ మరియు అమలు చేయాల్సిన నివారణ చర్యలు ఉంటాయి.

సరైన కాలపరిమితిలో తీవ్రమైన ఉల్లంఘనను సప్లయర్ పరిష్కరించాలనుకోకపోతే లేదా పరిష్కరించకపోతే, ఆ సందర్భాలలో Hersheyకి సప్లయర్‌ను తాత్కాలికంగా నిలిపివేసే లేదా తొలగించే హక్కు ఉంటుంది.

అనుకూలంగా లేని క్రింది అంశాలు Hershey ప్రోగ్రామ్ ప్రకారం తీవ్రమైన ఉల్లంఘనలుగా పరిగణించబడతాయి:

#### బాల కార్మికులు
• కార్మికులు/ఉద్యోగుల వయస్సును ధృవీకరించడానికి ఎలాంటి ప్రాసెస్ లేకపోవడం

#### వెట్టి చాకిరి
• నియామకం, ఉద్యోగమివ్వడం లేదా ఇతర రుసుములను కార్మికులు చెల్లించడం
• ఉద్యోగంలో నియమించడానికి ముందు కాంట్రాక్ట్/షరతుల గురించి చెప్పకపోవడం

#### వేతనాలు మరియు ప్రయోజనాలు
• కార్మికులకు సకాలంలో వేతనాలు లేదా ప్రయోజనాలను చెల్లించకపోవడం లేదా ఓవర్‌టైమ్ చెల్లింపు రేట్లతో సహా చట్టబద్ధంగా లేదా ఒప్పందం ప్రకారం తప్పనిసరిగా చెల్లించాల్సిన వేతనం కంటే తక్కువ చెల్లించడం

#### నైతిక వ్యాపార ప్రమాణాల ఉల్లంఘనలు
• U.S ఆర్థిక ఆంక్షలకు లోబడి ఉన్న పక్షాల ప్రమేయం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉన్న లావాదేవీలు
• ఎగుమతి నియంత్రణలకు లోబడి వస్తువులు లేదా సమాచారానికి సంబంధించిన చట్టవిరుద్ధమైన లావాదేవీలు.

#### ఇతరులతో కలిసే స్వేచ్ఛ
• ఇతరులతో కలిసే స్వేచ్ఛకు అసంబద్ధంగా అడ్డంకులు సృష్టించడం లేదా సామూహికంగా బేరసారాలు చేయడం లేదా ఇతరులతో కలిసే స్వేచ్ఛకు ప్రత్యామ్నాయ మార్గాలు
• వర్తక సంఘాలలో మరియు/లేదా సామూహిక బేరసారాలలో పాల్గొన్న లేదా పాల్గొనని కార్మికుల పట్ల వివక్ష చూపడం, ప్రతీకారం తీర్చుకోవడం, వేధించడం లేదా బెదిరించడం

#### వివక్ష మరియు వేధింపులు
• ఉద్యోగ నియామకం మరియు/లేదా ఉపాధి విషయంలో తీసుకునే నిర్ణయాల్లో వివక్ష చూపినట్లు ధృవీకరణలో తేలడం
• క్రమశిక్షణ, హింసాత్మక బెదిరింపులు లేదా ఇతర మార్గాలలో వేధింపులకు గురి చేసినా ప్లాంట్ మేనేజ్‌మెంట్ ఎలాంటి చర్య తీసుకోనట్లు ధృవీకరణలో తేలడం

#### ఫిర్యాదు విధానాలు
• కార్మికులందరూ యాక్సెస్ చేయగల గోప్యమైన ఫిర్యాదు విధానం లేకపోవడం
• ఫిర్యాదు చేసిన కార్మికులపై ప్రతీకారం తీర్చుకోవడం

#### ఒక వ్యక్తి భద్రతకు మరియు ఆరోగ్యానికి లేదా పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా పరిణమించే ఆరోగ్య, భద్రత, పర్యావరణ సమస్యలు.

# అనుబంధాంశం B : సప్లయర్‌లు & వ్యాపార భాగస్వాముల కోసం అదనపు వనరులు

### ప్రధానమైన ప్రమాణాలు & మార్గదర్శకాలు

- మానవ హక్కుల అంతర్జాతీయ నిర్ధారణ https://www.un.org/en/universal-declaration-human-rights/
- కార్యాలయంలో ప్రాథమిక సూత్రాలు మరియు హక్కులపై ILO నిర్ధారణhttps://www.un.org/en/universal-declaration-human-rights/
- బహుళ జాతీయ సంస్థల కోసం OECD మార్గదర్శకాలు https://www.oecdwatch.org/oecd-ncps/the-oecd-guidelines-for-mnes/
- వ్యాపారం మరియు మానవ హక్కులకు (UNGPలు) సంబంధించిన UN మార్గదర్శక సూత్రాలు https://www.ohchr.org/Documents/Publications/GuidingPrinciplesBusinessHR_EN.pdf
- UN గ్లోబల్ కాంపాక్ట్ యొక్క 10 సూత్రాలు https://www.unglobalcompact.org/what-is-gc/mission/principles
- ETI బేస్ కోడ్ https://www.ethicaltrade.org/eti-base-code

### బాధ్యతాయుతమైన సోర్సింగ్ మార్గాలు

- బాధ్యతాయుతమైన సోర్సింగ్ సాధనం: https://www.responsiblesourcingtool.org/
- లక్ష్యం పురోగతి బాధ్యతాయుతమైన సోర్సింగ్ ప్రయాణంhttps://aim-progress.com/storage/resources/responsible-sourcing-journey-v1.0-oct2016.pdf
- సప్లయర్‌ల కోసం వ్యాపార టూల్‌కిట్https://aim-progress.com/files/125/business-toolkit-complete-final-20-feb-2018.pdf

### ప్రభావవంతమైన నిర్వహణ వ్యవస్థలను సృష్టించడం

- సామాజిక మరియు కార్మిక నిర్వహణ వ్యవస్థలలో అంతర్జాతీయ సామాజిక అనుకూలత కార్యక్రమం రెఫరెన్స్: https://www.theconsumergoodsforum.com/wp-content/uploads/2018/01/GSCP_Reference_Tools_SLMS_interactive.pdf
- క్వాలిటీ మాన్యువల్‌లో The Hershey Company భాగస్వాములు https://www.thehersheycompany.com/content/dam/corporate-us/documents/partners-and-suppliers/Supplier%20Quality%20Expectations%20Manual%202017%20new%20logo%20final.pdf

### వెట్టి చాకిరి & నైతిక నియామకం

- IHRB బాధ్యతాయుతమైన నియామకం https://www.ihrb.org/uploads/member-uploads/Six_Steps_to_Responsible_Recruitment_-_Leadership_Group_for_Responsible_Recruitment.pdf
- Verité సహాయం అవసరమైన టూల్‌కిట్https://www.verite.org/help-wanted/
- బాధ్యతాయుతమైన నియామకం టూల్‌కిట్ https://responsiblerecruitmenttoolkit.org/about-rrt/

### బాల కార్మికులు

- వ్యాపారం కోసం ILO- IOE మార్గనిర్దేశక సాధనం https://www.unglobalcompact.org/library/3881
- న్యాయమైన కార్మిక సంఘం https://www.fairlabor.org/topic/child-labor

### అదనపు అంశాలు

- ఫిర్యాదు విధానాలు: https://www.shiftproject.org/resources/publications/remediation-grievance-mechanisms-corporate-responsibility-respect-human-rights/

- మహిళా సాధికారత: https://www.unglobalcompact.org/take-action/action/womens-principles

o Gender Dimensions on the UN Guiding Principles
o https://www.bsr.org/reports/BSR_Gender_Equality_in_Codes_of_Conduct_Guidance.pdf

- వివక్ష & వేధింపులు: https://www.ilo.org/empent/areas/business-helpdesk/faqs/WCMS_DOC_ENT_HLP_BDE_FAQ_EN/lang--en/index.htm